# గడియారం గొల్లుమంది

ఉదయం పదకొండుగంటలు దాటింది. మేరీ ప్రయాణానికి సిద్ధమయింది. ఆమె, చక్కని దుస్తులుధరించి చూపరులకాకర్షణ కలిగిస్తున్నది. ఆమె బసచేసిన హోటలు గదిలోని తన కొద్దిపాటి సామాను బండిమీద భద్రపరిచింది. ఆఖరిసారిగా హోటలు యజమానికి కృతజ్ఞత తెలిపి బయల్దేరింది. ఇంతలో హోటలులోని పెద్ద "బట్లరు" కంగారుగా తన యజమాని చెవులో యేదో చెప్పాడు. యజమాని గబగబ మేరీని సమీపించి యేదో అడగాలనుకొని, అడగలేక సంశయించాడు. మేరీ వెంటనే ఏమిటన్నట్లు తల పైకెత్తింది.

యజమాని మెల్లగా "క్షమించాలి మీ గదిలో అమర్చిన టేబులు గడియారం కనబడ లేదండీ" అంటూ తన సంశయాన్ని వెలిబుచ్చాడు.

"గడియారమా! నాకు తెలియదండి." ఏమీ యెరుగనట్లు మేరీ జవాబిచ్చింది.

"అదికాదండి ప్రొద్దుటివరకు అది మీ గదిలో వున్నట్లు మా బట్లరు చెప్తున్నాడు. ఇప్పుడు చూస్తే అది కనుపించలేదట అందుకని మిమ్మల్ని..." అంటూండగానే,

"అయితే అది నేతీశాననా?" మేరీ కొంచెం గంభీరంగా పలికింది

"మీరు తీశారని నేననను కాని అది అక్కడ ప్రొద్దుటవరకు వుండటమాత్రం నానమ్మకం" అంటూ నసిగాడు యజమాని

"అసలు అది నాగదిలో వున్నట్లుకూడా నే గమనించలేదండి అయినా నాకు టైము కావలసినప్పుడు నా చేతిగడియారాన్నే చూసుకొనేదాన్ని. నాకు దానివివరాలు యేమీ తెలియవండి. దయవుంచి యింకెవరినైనా కనుక్కోండి. నాకు బండీటైమవుతున్నది" అంటూ తన ప్రయాణానికి తొందరపడసాగింది

"క్షమించాలి అది ప్రొద్దుటవరకు మీ గదిలో చూచినట్లు మా బట్లరు చెప్తున్నాడు మీరు గది ఖాళీచేయటం, గడియారం మాయమవటం ఒకేసారి జరిగినయ్" అంటూ యజమాని నెమ్మదిగా పలికాడు

"అయితే మీ గడియారాన్ని నే దొంగిలించాననేగా మీ అనుమానం?" మేరీ అడగదలచుకొన్నది సూటిగా అడిగేసింది.

"మాకు ఒకరిమీద అనవసరంగా నింద వేయాలని లేదు, మీ గదిలో వస్తువు పోయింది గనుకనే మిమ్మల్ని అడగవలసి వచ్చింది" యజమాని కొంచెం హోదాతో పలికాడు.

యజమాని మాటలతో, అంతులేని ఆవేశంతో మేరీచండీరూపం దాల్చింది. ఒకసారి తన చేతిగడియారం చూచుకున్నది. ఇంకా తన ప్రయాణానికి, అరగంట వ్యవధి మాత్రమే వున్నది వస్తువుసంగతి తేలేవరకు యజమాని తనని వదలడనుకుంది. అప్పటికే హోటలుముందు జనం గుంపుగా జేరారు

మేరీ యజమానివైపు తిరిగి "ఇదిగో మీరు నన్ననవసరంగా అనుమానిస్తున్నారు నాకవతల చాల అర్జంటుపనులున్నయ్ నేను ప్రయాణం ఆపుకున్నానంటే దానికితగిన నష్టపరిహారం మీరు చెల్లించాల్సి వుంటుంది" అంటూ బెదిరింపుగా పలికింది.

"చంద్ర"

"ఇదిగో మీపనులతో, ప్రయాణాలతో మాకు సంబంధంలేదు మాకుకావలసింది మా గడియారం సంగతి" యజమాని నిక్కచ్చిగా జవాబిచ్చాడు.

"మీరు యేమైనా చెప్పండి నేనుమాత్రం ప్రయాణం ఆపదలచుకోలేదు తరువాత ఇక మీ యిష్టం" తన నిర్ణయానికెదురులేనట్లు మేరీ చెప్పేసింది

"గడియారంసంగతి తేలేవరకు మిమ్మల్ని ఒక్క అడుగుకూడ కదలనివ్వను." యజమాని తాను చెప్పవలసింది మొహాన అనేశాడు.

ఈ మాటతో మేరీ మరి రెచ్చిపోయింది. తనని, అందులో ఆడదాన్ని పట్టుకొని పదిమందిలో నిలవేయటం, పైగా అపవాదంటగట్టటం భరించలేకపోయింది తోకత్రొక్కిన త్రాచులాగ మేనేజరువైపు తిరిగి "అయితే మీరు నేనుదలచింది చేసుకోండి' అంటూ తెగించి బయల్దేరబోయింది

ఇంతలో హోటలు యజమాని పోలీసు ఇన్‌స్పెక్టరుకు ఫోను చేశాడు. అయిదు నిముషాలలో ఇన్‌స్పెక్టరు, అనుచరులతో హుటాహుటిగా వచ్చేశాడు. యజమాని జరిగినదంతా పొల్లుపోకుండా చెప్పేశాడు. వెంటనే సోదా చేయమని గూడ విన్నవించాడు.

ఇన్‌స్పెక్టరు మేరీవైపుతిరిగి "ఏమండీ మిమ్మల్ని మేము సోదాచేయటాని కభ్యంతర మేమైనా..." కొంచెం తగ్గుస్థాయిలో అడిగాడు.

"నిరభ్యంతరంగా చూసుకోండి" మేరీ జవాబిచ్చింది.

"కాని..." అంటూ మేరీ యేదో చెప్పబోయి కొంచెం ఆగింది

"ఊ ...మీ అనుమానమేమిటో చెప్పండి" వెంటనే యిన్‌స్పెక్టరు అడిగాడు.

"ఏమీ లేదండి. నా కవతల చాలఅర్జంటు పనులున్నయ్ ఇప్పుడు నాప్రయాణం ఆగిందంటే నాకు చాల కష్టం కలుగుతుంది. నాకింకా పావుగంట కంటే యెక్కువ టైము లేదు గడియారం కనుపించకపోతే మీరు నష్టపరిహారం యిప్పించాల్సి ఉంటుంది" ఖచ్చితంగా తన అభిప్రాయం వెలిబుచ్చింది.

ఇన్‌స్పెక్టరు కొంచెం సందిగ్ధావస్థలో పడ్డాడు. వెంటనే "ఊ; కానివ్వండి. నష్టపరిహారం నే నిచ్చుకుంటాను" యజమాని ధైర్యంగా పలికాడు.

ఇన్‌స్పెక్టరు, తన అనుచరులతో మేరీ సామానంతా సోదా చేయసాగాడు. ఆమె బండిమీదకు యెక్కించుకున్న సామానంతా ఒక్కొక్కటే దింపి కలయ చూచారు. అక్కడ చేరినజనం, ముందు జరగబోయే దానికి యెదురు చూడసాగారు. సోదా అంతా ముగిసే సరికి యింకా పన్నెండు గంటలకు, ఐదు నిమిషాలు తక్కువగా వుంది.


సోదాలో యేమీ కనుపించక పోయేసరికి యజమాని కొంచెం కంపించసాగాడు. మేరీ ముఖం వికసించింది. ఇన్‌స్పెక్టరు, అనుచరులతో ప్రక్కకు ఒదిగి నిలబడ్డాడు.

మేరీ తన ప్రయాణాన్ని నష్టపరిహారాన్ని గురించి హెచ్చరించింది. హోటలు యజమానికేమీ పాలుబోవటం లేదు తానుజరిపిందంతా వృధా శ్రమనుకున్నాడు. పైగా నష్టపరిహారం చెల్లించాల్సి వచ్చేసరికి మరీ తికమకలో పడ్డాడు. ఇన్‌స్పెక్టరు యిక తానుముందేమిచేయాలో తేల్చుకోలేక పోతున్నాడు

ఇంతలో హోటలు కెదురుగా వున్న "టవరుక్లాక్" పన్నెండు కొట్టనారంభిం

# చూడండి మెక్లీన్సు దంతాల్ని ఎంత చక్కగా శుభ్రపరుస్తుంది!

పరిష్కరించడానికి సాధ్యంకాని చాలకఠిన సమస్యను ఈ మూడు టీ కప్పులు నిరూపిస్తున్నవి. అవే పళ్లు అనుకోండి వాని ముందుభాగాల్ని శుభ్రం చేయవచ్చు. వెనుక భాగాల్ని శుభ్రపరచవచ్చుకాని, ఆ పళ్ల మధ్యనున్న సందుల మాటేమిటి? అవి మామూలుపద్ధతిలో తోమటానికి అందేవి కావు. అత్యంత అపాయకరమైన విష క్రిములు అక్కడే దాగివుంటాయి. పళ్ల అందాన్ని చెక్కు చెదరకుండా కాపాడుకో దలచిన వారంతా, ఎప్పటికీ ప్రమాద కరమే అయిన 'లైపాయిడ్స్'ను గురించి తప్పక చదివి తెలిసికోవాలి.




మెక్లీన్సు, మామూలుపద్ధతిని తోముటలో అందని అపాయకరమైన చోట్లకు సూటిగా చొరబడి శుభ్రపరచును.

## దంతక్షయాన్ని అరికట్టుటకు అత్యంత ప్రధానమైనది అదే

మీ పళ్లమీద ఏర్పడిన జారుపొరలో కొన్ని కొవ్వు పదార్థములున్నవి. దీనినే 'లైపాయిడ్స్' అని దంత వైద్యులు నిరూపించి యున్నారు. దీనిని ఎంతబాగా తోమినా పోవు. ఆ పొరలోపల వెనకా అవ్వాలు తమ భయంకరమైన పనిని సాగిస్తూనే వుంటాయి. అవి మీ పళ్ల మెరుగును తినివేస్తూనే వుంటాయి. ఆ దంతక్షయను అరికట్టడానికి తొలిమెట్టు ఈ 'లైపాయిడ్స్'ను క్రమం తప్పకుండా తొలిగిస్తూనే వుండడం.

'లైపాయిడ్స్'ని విశేషంగా తొలిగించ టానికి ఉన్న ఒక్కటే మార్గం, వానిని కరిగించివేయడం. నోటినిండా నురగను కలిగించక బహు సున్నితముగాను, చాల సురక్షితంగా, అతి శీఘ్రంగా 'లైపాయిడ్స్'ను, సూటిగా పారించే గుణమును మెక్లీన్సు కలిగియున్నది. అదే దంత క్షయాన్ని అరికట్టుటకు అత్యంత ప్రధానమైనది.

మెక్లీన్సును క్రమం తప్పక రోజుకు రెండు సార్లు ప్రతిరోజు వాడండి. మరి, జ్ఞాపకం వుంచుకొనండి మెక్లీన్సు ధావళ్యంగల దంతాలే ఆరోగ్యవంతమైన దంతాలు.




క్లోరోఫిల్ కలదిన్నీ లభిస్తుంది

MTY-41-TEL

ఇటీవలి ఫిలింన్యూస్ మరియు సంగీతముగల 'మెక్లీన్సు ఫిల్మ్ గెమ్ ఝమ' ప్రోగ్రాంను రేడియో సిలోన్ 41 మీటర్లమీద ప్రతిసోమవారమున్ను రాత్రి 8½ గంటలనుంచి 9 గంటలవరకు వినుడు.


# గడియారం గొల్లుమంది

చింది యజమాని గుండెలో గంటలు మోగు మ్రోగసాగినయ్. మేరీ ఒక్కొక్క గంటే మనసులో లెక్క పెట్టసాగింది.

"టవర్‌క్లాక్" గంటలుకొట్టే తన పని ముగించుకుంది. అంతా నిశ్శబ్దంగా వుంది. ఇంతలో మళ్లీ సన్నని శబ్దంతో గంటలు విని పించ సాగినయ్. అంతా శబ్దం వచ్చే వైపు పరికించి చూడసాగారు. ఒక్కసారిగా జన మంతా విస్తుపోయారు. తనలోనుంచి గంటలు వినిరావటం చూచి మేరీ సంభ్రమించి పోయింది. హోటలు యజమాని సంతో షంతో యెగిరిగంతేశాడు. సన్నని శబ్దం పన్నెండుగంటలూ కొట్టి ఆగిపోయింది.

వెంటనే యజమాని "ఇదిగో మా గడి యారం" అంటూ మేరీని సమీపించాడు.

మేరీ తలవంచుకొని శిలా ప్రతిమ లాగ నిల్చుండిపోయింది. ఇక చేసేది లేక మేరీ వణుకుతున్న చేతులతో, తాను ధరిం చిన బుట్టగౌనులోంచి గడియారం బయటికి తీసింది.

జనమంతా విస్తుపోయారు.

ఇన్‌స్పెక్టరు కలా నిజమా అని ఆశ్చర్య పోయాడు.

యజమాని వెంటనే "చూశారా! ఇన్ స్పెక్టర్! మా గడియారం యెక్కడున్నా హెచ్చరిక చేస్తూనే ఉంటుంది" ఉత్సా హంగా పలికాడు.

ఇన్‌స్పెక్టరుకిదంతా అయోమయంగా వుంది. మళ్ళీ యజమాని చెప్పటం ప్రారం భించాడు.

"ఇది మామూలు గడియారం కాదు సార్. ఇది ప్రతిగంటకు గంటలు వినిపిస్తుంది. ఇది చాల విలువైందికూడా. అందుకే మాకింతటి అభిమానం" అంటూ దాని రహస్యాన్ని వెలిబుచ్చాడు.

రహస్యం తెలియగానే మేరీ ముఖం నల్ల బారింది.

వెంటనే ఇన్‌స్పెక్టరు మేరీని తనకౌగిలిలో కెక్కించుకున్నాడు.

గుమికూడిన జనమంతా గందరగోళంగా మేరీ వైపు చూడసాగారు.

హోటలు యజమాని నష్టపరిహారం తిప్పించినందుకు, కృతజ్ఞతగా గడియారం వైపు ఒక్క చూపు చూశాడు.

గడియారం విజయగర్వంతో గంట కొట్టి గొలున నవ్వింది.

(లారెన్స్ హౌస్‌మన్ కథ ఆధారంగా)

★